


ఆంధ్రుల పత్రిక - అంతర్జాతీయ పత్రిక

# రచన

ఇంటింటిపత్రిక

మార్చి 2004

196 పేజీలు

రు. 40/- :: US $ 12

## తారణ నామ సంవత్సర ఉగాది ప్రత్యేక సంచిక

కోడూరి శ్రీరామమూర్తిగారితో ప్రత్యేక ఇంటర్వ్యూ - ఎలక్ట్రాన్

తానా - 2003 బహుమతి పొందిన 6 కథలు - న్యాయనిర్ణేతల విశ్లేషణలు

చైనా చిలకలు (నవల) :: అవసరాల రామకృష్ణారావు

సంపుటి : 3
సంచిక : 12
మార్చి : 2004

ఇంటింటిపత్రిక

పేజీలు : 196
వెల :
రూ. 40/-

ముఖచిత్రం : **ఉగాది కన్య** చిత్రకారుడు : **ప్రసాద్**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్: (ఆ):27071500 (ఇ) : 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

**సంపాదకీయం..... 5**

## కథలు

కథా ప్రహేళిక : : వైరస్ - డి. కామేశ్వరి ... 14
దాది - కేతు విశ్వనాధ రెడ్డి ... 45
కలియుగం - ప్రసాద్ నల్లమోతు ... 52
బతుకంతా పండగే! - మిట్టా అశ్వర్థలక్ష్మి ... 54
కవితా! ఓ కవితా! - కె.వి. గిరిధరరావు ... 57
పాస్‌పోర్ట్ - మాచిరాజు సావిత్రి ...108
కథాపీఠం :: మెరుపుల బుల్లి దువ్వెన ...110
- యడవల్లి రత్నమాల
అభ్యాగతుడు - జొన్నలగడ్డ లలిత ...180

## సీరియల్ రచనలు

సైన్సు నడచిన బాట - డా॥ కవనశర్మ ... 12
సీత (ఉత్తర ఖండము)
- విశ్వనాథ అచ్యుతదేవరాయలు ... 32
పసిడి మనసులు - జి. జానకీశాస్త్రి ... 41
శ్రీరాముని దయచేతను... - వసుంధర ... 61
వెండితెర వెలుగులు - కంపెల్ల రవిచంద్రన్ ...187

## ప్రత్యేక రచనలు

తెలుగు కథకు దీటులేని గీటురాయి ... 22
- ఎలక్ట్రాన్
ఆధునిక చిత్రకళ అందరికీ అర్థం కాదా? ...174
- డా. యస్వీరామారావు

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 7
పజిలింగ్ పజిల్ - అవసరాల రామకృష్ణారావు ... 8
సాహితీవైద్యం - వసుంధర ... 35
చిన్ని Noteలో ఎన్నెన్నో . . . . ... 50
- అవసరాల రామకృష్ణారావు
చార్మినార్ కబుర్లు - యామిజాల రాజీవ ...193

## కవితాలంకారికులు

డా. సి. నారాయణరెడ్డి ... 2
ఈమణి ... 56
కిరణ్‌ప్రభ ...195

## పూర్తి నవల

చైనా చిలకలు - అవసరాల రామకృష్ణారావు ... 67

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

(మిగతా 4వ పేజీలో)

## పాత 'రచన'లు పొందే విధానం

చాలా కాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | సంచికలు | | వెల | | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|---|
| 3. | ఫిబ్రవరి '93 నుండి సెప్టెంబర్ '93 | 7 | రు. 70/- | US $ 31 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | US $ 30 | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 15. | మార్చి '00 నుండి డిసెంబర్ '00 | 8 | రు. 150/- | US $ 48 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 16. | ఏప్రిల్ '01 నుండి డిసెంబర్ '01 *(2001 జన్మదిన ప్రత్యేక సంచికతో సహా)* | 11 | రు. 190/- | US $ 60 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 17. | జనవరి '02 - డిసెంబర్ '02 (దీపావళి ప్రత్యేక సంచికతో సహా) | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 18. | జనవరి '03 - డిసెంబర్ '03 | 12 | రు. 240/- | US $ 54 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |

పాత సంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేషన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపగలము. ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.

## వచ్చే సంచికలో...

# కార్టూన్ పోటీ ఫలితాలు

*(3వ పేజీ తరువాయి)*

## తానా - 2003 కథల పోటీలో బహుమతి పొందిన కథలు




నందిని - *అక్కిరాజు భట్టిప్రోలు* ...118

మిత్తవ - *మంచికంటి* ...128

హాలాహలం - *వి. ప్రతిమ* ...138


అతడు - నేను - *కె. వరలక్ష్మి* ...144

ఆ ఇల్లు మూత వడ్డది - *పెద్దింటి అశోక్‌కుమార్* ...150

చలివేంద్రం - *జాతశ్రీ* ...159

# విరుద్ధ దిశల మధ్య

డా॥ సి. నారాయణరెడ్డి



పదం కదలదు
ప్రాణాలు బిగుసుకు పోతే.
మేఘం కురవదు
మేను గడ్డకట్టుకు పోతే.
కదలడం
కరగడం
సృష్టి దృష్టిని నడిపించే మూలసూత్రాలు.
వినూతన కల్పనకూ
విపరీత విధ్వంసనకూ
అంత తేలిగ్గా కారణాలు దొరకవు.
తెల్లారి లేచి చూసే సరికి
తోటలో
అంతవరకు పెదవి విప్పని మొగ్గలు
అమాంతంగా పూలై నవ్వేస్తాయి.
అటు అడవిలోకి వెళితే
కార్చిచ్చు సెగలు
పచ్చని వృక్షాల శరీరాలను
నిర్దాక్షిణ్యంగా కాల్చేస్తాయి
ఒకవైపు హృదయ పుటల మీద
మెత్తగా హత్తుకుపోయే ఆకర్షణలు
మరోవైపేమో
రక్తనాళాలకు కంపరమెత్తించే
భయంకర దుర్ఘటనలు.
ఈ పరస్పర విరుద్ధ దిశల మధ్య
ఆశల శ్వాసల దారాలు తెగిపోకుండా
నిలవక తప్పదు
మనిషికైనా ప్రకృతికైనా.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**శాండిల్య మార్కెటింగ్**
5-4-670, నాంపల్లి స్టేషన్
రోడ్, హైదరాబాద్-500001
ఫోన్:4614641, 4602491

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

**పో**టీ అన్నది ప్రబంధ కావ్యాల కాలం నుంచీ ఉన్నది. ఆధునిక సాహిత్య ప్రక్రియలో ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వారు నిర్వహించిన నవలల పోటీ పేర్కొనదగ్గది. పోటీలో పోటాపోటీగా నిలిచిన 'వేయిపడగలు', 'నారాయణరావు' ఆ బహుమతిని పంచుకున్న వైనం అందరికీ తెలిసిన విషయమే! దీని తాత్పర్యం –

ఒక పోటీకి వచ్చిన రచనల్లో ఒకటి కన్న ఎక్కువ రచనలు బహుమతికి అతి దగ్గరగా నిలుస్తాయన్నది. ఆ కారణంగానే 'రచన' కథల పోటీ నిర్వహించినప్పుడు ప్రథమ, ద్వితీయ బహుమతులని వర్గీకరణ చేయకుండా చివరికి తేలిన కథల స్థాయిని బట్టి బహుమతులను నిర్ణయించడం జరిగింది. అంతకు ముందు ఓసారి నిర్వహించిన పోటీలో ముగ్గురు న్యాయనిర్ణేతలు మూడు విభిన్న కథలకు ప్రథమ బహుమతి సూచించడం జరిగింది. వారిలో ప్రతి ఒక్కరికీ మిగతా ఇద్దరూ ఎవరో తెలియదు. ప్రతి ఒక్కరూ పోటీకి అందిన ***"ప్రతి కథ"***నూ చదవడం జరిగింది. ఇలా న్యాయనిర్ణేతలు అన్ని కథలూ చదివినప్పుడే పోటీకి న్యాయం జరుగుతుందన్నది మా విశ్వాసం.

కొన్ని సంస్థలూ, పత్రికలూ ఇలాంటి పోటీలు పెట్టిన సందర్భాలలో మొదటి స్థాయిలో పరిశీలన జరిపి, రెండవ స్థాయికి ఓ పాతిక యాభై కథలు అందించడం, అక్కడ్నించి ఓ పదికి లోపు కథలు మూడవ స్థాయి వారికి అందడం, వాటి నుంచి వారు బహుమతులు నిర్ణయించడం జరుగుతోంది. ఈ పద్ధతి రెండు, మూడు స్థాయి న్యాయనిర్ణేతలకు సులువుగా ఉండి ఉండవచ్చు. మొదటి స్థాయిలో వడపోత పోసే వారి దృక్పథం, భావజాలం, అభిరుచి ప్రకారం ఎంపికైన కథలే రెండవ స్థాయి వారికి అందుతాయి. అదే క్రమంలో మూడవ స్థాయి వారికీనూ. అంటే సబ్జెక్టివిటీ పోషించే పాత్ర గణనీయం. అసలు పోటీకి వచ్చిన మొత్తం సరుకు ఏమిటో రెండవ, మూడవ స్థాయి వారికి తెలియదు. తెలుసుకుందామనుకున్నా మొదటి స్థాయి నుంచి సహకారం లభిస్తుందా అన్నది శేషప్రశ్న! ఈ క్రమంలో ఐదారు మంది పరిశీలకుల సబ్జెక్టివిటీకి లోబడిన కథలే చివరి స్థాయి వారికి చేరుతవి. వాటి నుంచే వారు తమ సబ్జెక్టివిటీకి లోబడి బహుమతులు నిర్ణయించాల్సి వస్తోంది. ఇది ఎంతవరకూ సమర్థనీయం? అందుకే ఒక పోటీకి అంతిమ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించేవారు ఆ పోటీకి అందిన అన్ని కథలనూ చదివి తీరాలి. అప్పుడే వారి గుణ నిర్ణయంలో సమతుల్యం ఉంటుంది. అలా కానప్పుడు కేవలం ఒక దృక్పథాన్నో, భావజాలాన్నో ప్రస్ఫుటింపజేసే కథలు బహుమతులు అందుకుంటాయి. అవే తెలుగు కథలన్న దురభిప్రాయాన్ని కలుగజేస్తాయి. అందుకే –

తెలుగు కథా ప్రాభవానికి దోహదపడే సదుద్దేశ్యంతో పోటీలు నిర్వహించే సంస్థలు, పత్రికలు న్యాయనిర్ణేతల చేత బలవంతంగానైనా పోటీకి అందిన కథలన్నింటినీ తప్పనిసరిగా చదివించాలి. వారు తమకి నచ్చిన జాబితా అందజేసే వరకూ ఒకరికొకరు తెలియకుండా జాగ్రత్త పడాలి. ఇలా చేయడానికి నిర్వాహకులకు కొంత అధిక శ్రమ, ప్రయాస తప్పదు. అయినా చివరికి లభించే ఫలితం దాన్ని మరపింపజేస్తుంది.
అప్పుడు కథకులందరూ నిస్సంకోచంగా అన్ని పోటీలలోనూ పాల్గొంటారు.
ఆ రోజు వచ్చిన నాడు నిఖార్సయిన తెలుగు కథ జయకేతనం ఎగుర వేస్తుంది.

**135 & 136**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



ఫిబ్రవరి సంచికలో 'బాబోయ్ టి.వి. పాఠాలు' అంటూ వేసిన కార్టూన్లంత భయంకరంగా లేవు టి.వి. పాఠాలు. అవి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్నాయి. మంచి పనులను కూడా విమర్శించి నిరుత్సాహ పరిస్తే ఎట్లా?

'గుండె మీద బండ' మన ఆఫీసు వ్యవహారాలకి అద్దం పడ్తూ ఉంది. ఫైర్ ఎక్స్‌టింగ్‌విషర్ మూడు సంవత్సరాల వరకు వాడకుండా వృధాగా ఉంచారని ఒక ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ మెమో ఇచ్చాడుట.

'ఇంటర్నేషనల్ ఫ్రాంఛైజీ' కథలో "కాఫీ, టీ, మన దేశంలో ప్రవేశపెట్టినప్పుడు ఉచితంగా ఇచ్చారుట" అని రాశారు. అది అక్షరాల నిజం. నా చిన్నతనంలో కాఫీ, టీ కంపెనీలవారు టీ, కాఫీలు ఉచితంగా ఇవ్వడమే కాకుండా, కాఫీ, టీ పొడి పొట్లాలు కూడా ఉచితంగా ఇచ్చేవారు. 'కథాపీఠం' పురస్కారం పొందిన కథ 'ఆఘాతహృదయుడు' బాగుంది. న్యాయ నిర్ణేతల పేర్లు కూడా వ్రాయండి.

*కె. రామారావు,* హైదరాబాద్

జలంధరగారి 'వెలుతురు' మానసిక విశ్లేషణల సమాహారం. ఆవేశంలో విచక్షణ కోల్పోయి, భర్త మీద హక్కు కోరుకొని, తన మూర్ఖత్వంతో వివాహ బంధం విచ్ఛేదం చేసుకోబోయిన నందిని లాంటి యువతులకు కనువిప్పు కలిగించే మిత్ర విలక్షణమైన వ్యక్తి. అతను భార్యకు చెప్పే ప్రతీ మాట మనం తరచూ మననం చేసుకోవాల్సిందే. భర్త సంపాదనలో హక్కు వున్నా, ఆలోచనలు, ఆదర్శాల మీద మాత్రం భర్తతో పంచుకుంటే కాని రాదంటాడు మిత్ర. చక్కటి వివరణ. అటెన్షన్ ఎదుటి మనిషి గుర్తించి యిచ్చేది, కోరుకుంటే వచ్చేది కాదంటాడు మిత్ర. ఆణిముత్యం లాంటి మాట. సమాధి గురించి మిత్ర చెప్పిన మాటలు ఆచరణీయం. మనం మనంగా ఏమిటి? అని ఆలోచించమంటాడు నందినితో. మిత్ర చెప్పింది అర్థం చేసుకుని ఆచరించకలిగితే మన మనస్సులు వెలుగులు వెదజల్లుతుందనేది సత్యం.

*ఆర్. ఇంద్రావతి,* విజయవాడ

'సీత' పౌరాణిక నవలలో "ఊర్మిళ లేఖ" ద్వారా రచయిత ముగ్గురు రాణుల పాత్ర చిత్రణ, మనో విశ్లేషణ చాల చక్కగా చిత్రించారు. రాముడిని అడవికి పంపుటలో గల ఆంతర్యాన్ని, నాటి పరిస్థితులకు అనుగుణంగా కైక ఆలోచనా ధోరణి, ఆమె ప్రవర్తించిన తీరుని (లోకనిందకు వెరవకుండా) వేద భాగములైన బ్రాహ్మణములను ఆధారముగా చేసికొని వివరించిన తీరు అభినందనీయం. అద్భుతం.

కైక, మంధర అనగానే అన్యాయంగా అసూయతో రాముడిని అడవికి పంపిన దుష్ట స్త్రీ పాత్రలుగా సమాజంలో ముద్ర పడిపోయాయి. (సినిమాల, సీరియల్స్‌ల ప్రభావం కూడా కొంత ఉంది). లోకంలో దుష్ట స్త్రీ పాత్రలకు ప్రతీకగా నిలచిపోయిన వారి అంతరంగాన్ని, ధర్మ రక్షణ కొరకు (తమకు అపకీర్తి వచ్చునని తెలిసీ) సిద్ధపడిన వారి త్యాగనిరతిని.... దీనిని చదివి అందరిలో కొందరైనా తెలుసుకోగలిగితే రచయిత కృషి, ఆ పాత్రలకు న్యాయం సిద్ధించినట్లే. దీనిని చదివిన కొంతమంది మరికొంతమందికి చెప్పినట్లయితే, అలా - అలా.... జరిగితే కైక, మంధల స్వరూప స్వభావాలు వారి అసలు ఆంతర్యం లోకానికి తెలిసీ తద్వారా వారి పాత్రలని, రామాయణం జరగడంలో వారి ప్రాధాన్యతని, రామాయణాన్ని సరైన దృష్టితో అవగాహన చేసుకోగలరని నా ఆశ. నేటి యువతరానికి ఈ విశ్లేషణ ఎంతో ఉపయోగకరం. రచయితకు నా ధన్యవాదాలు.


ఈ మధ్యన తరచుగా 'రచన'లో అచ్చు తప్పులు చాల పడుతున్నాయి. దయచేసి సంపాదకులు దీనిని గమనించగలరని ఆశిస్తున్నాను. ఉదా. నవంబరు నెల రచనలో పేజీ 71, 72, 73లలో తిరుచుగున్న - సేవలను, జరగదేక వీరుడు మొదలైనవి. కొన్నిచోట్ల ఈ తప్పుల వల్ల ఆ వాక్యం యొక్క అర్థమే మారిపోవుచున్నది. గత ఆరేడు నెలలుగా ఇలాంటి తప్పులు 'రచన'లో మామూలైపోయాయి. ఎప్పటికప్పుడు మీకు తెలియబరచాలనుకుంటూనే బద్ధకిస్తున్నాను.

*ఎం. లక్ష్మి, విక్రోలి, ముంబాయి*

ఈ నెల (ఫిబ్రవరి) సంచికలో "మూ.ప్ర. - ఒ. స" - నా కిష్టమైన శీర్షిక - కూడా లేకపోవడంతో ఆ అర్హత కూడా కోల్పోయాను. ముందు ముందు అయినా తగిన జాగ్రత్త తీసుకుంటారని ఎదురు చూస్తూ -

మీ అభిమాని

*వల్లభనేని మురళీధర్,* హైదరాబాద్






**135 & 136**

కూర్పరి : **తాజరావు**
(కోల్‌కటా)

1. **ఆలశ్యము చేస్తే దొరకరు???**
2. **మహానుభావులలో వందనములు తీసుకుంటున్నదెవరు???**
3. **నువ్వు, నేను, అతడు, ఆమె, వాడు, వీడు....???**

పై మూడు ప్రశ్నలకి కలిపి ఒకే సమాధానం రాసి పంపండి.
కూపను జతచేయడం మరువకండి!!!

131వ సంచికలోని ప్రశ్నలు

1. **రఘువంశ మహారాజు ముద్దుల భార్య ముద్దుపేరు???**
2. **ప్రథమాక్షరం లోపించిన దేవభాషలోని 'ఒక' ఆమ్రేడితం???**
3. **తలతెగిన 'జగదేక' వీరుడు మొహం చాటేశాడులెండి???**

సరైన జవాబు : కైక

**విజేతలు:టి. హేమనళిని (హనుమకొండ), నడవ ఆశీర్వాదం (బంటుమిల్లి)**

**విజేతలు కాని విజేతలు :** సాధు హైమావతి, పొన్నాడ సుభద్రాదేవి, వి.వి. సూర్యనారాయణమూర్తి, వి.ఎస్.వాణి (కాకినాడ), తాజరావు (కోల్‌కటా), డా. ఎం.లలితకుమారి, డా. సి.వి.కె.వై. శర్మ, రామరాజు లక్ష్మీనారాయణ (గుంటూరు), కె. మణికమ్మ, ఎన్.ఆర్. కూరెళ్ళ, కె.వి. సుభద్ర, కె. రమణమ్మ (విశాఖపట్నం), కె. సీతారామారావు, పి.బి.ఎస్. ఇందిర, ఎ.గోపీనాధరావు, డా. ఎస్. ప్రభాకరరావు (విజయనగరం), ఎం.వి.దాస్ (ఎస్.కోట), బి. మదాలస (బెంగుళూరు), ఎస్. మనోరమ, బెడదకోట పద్మావతి, ఎస్. ప్రభావతి, రమణ ఎస్. (హైదరాబాద్), పాత్రుని శ్రీచరణ్ (శ్రీకాకుళం), కె. రంగాచారి (వరంగల్), తెనాలి శేషగిరిరావు (పీలేరు), కొండుపర్తి వేంకట జగన్నాధదాసు, ఎస్. సాంఖ్యాయని (సికింద్రాబాద్), డా. కొండపల్లి రామారావు, పి.వి. రామారావు, టి. కమల (ఖమ్మం), కోగంటి మురళీకృష్ణ (చిలకలూరిపేట), నెల్లుట్ల రమాదేవి (ఘన్‌పూర్), అల్లీ రామకృష్ణ (కలికిరి), దేవరం సతీష్‌కుమార్ (మెట్టుపల్లి), తాండ్యాల రామచందర్ (చెన్నూర్), జె. సావిత్రి (అనంతపురం), సిహెచ్.వి. బృందావనరావు, యం. నిర్మల (విజయవాడ), ఓరుగంటి మురళీధర్ (కర్నూలు), గరిమెళ్ళ అన్నాజీరావు (ఎ.అన్నవరం), పెద్దాడ వెంకటేశ్వర్లు (సి.కా.నగర్), కళ్యాణి (ఔరంగాబాద్), కణుగుల వెంకటరావు (శ్రీకాకుళం), వి.యస్.యన్.మూర్తి (తణుకు),

132వ సంచికలోని ప్రశ్నలు

1. **'కాబట్టి' అదేనండి. ఏమిటది?**
2. **'ఇందులో దారి' తప్పితే ఇంకేముంది? పరిస్థితి అంతా అయోమయం. ఏమిటది?**
3. **'చూడ'ను అంటే కుదరదు. ఏమిటది?**

సరైన జవాబు : కాన

**విజేతలు: జి.వి. అరుణకుమారి (తాడేపల్లిగూడెం), యం.వి.యస్. రామశేషు (గుంటూరు)**

**విజేతలు కాని విజేతలు :** పి. దేవసేనమ్మ, కె.వి. సుబ్రహ్మణ్యం, డా. చెన్నయ్యా లాలం (నెల్లూరు), యం. నిర్మల, సిహెచ్. బృందావనరావు, ఆర్. ఇంద్రావతి (విజయవాడ), పెద్దాడ వెంకటేశ్వర్లు, పెద్దాడ రుక్మిణి (సి.కా.నగర్), యస్.కె. సాలంకాయన, బి. పద్మావతి, యం. హారావళి, కోట లలిత, ఎం.ఎం. మురళి(సికింద్రాబాద్), కె.బి. రామలింగం, జి.సి.జి.వి. (చెన్నై), ఆర్.వి.వి.యస్. శ్రీనివాస్ (జగదల్పూర్), రావాడ సత్యనారాయణ (బొబ్బిలి), వేదుల సూర్యనారాయణమూర్తి (తణుకు), ఉపద్రష్ట దుర్గాశారద (గుడివాడ), రాజారావు (కోల్‌కటా), పుప్పా సీతామహాలక్ష్మి, ఎం. వత్సల, ఎం.సి. ఆంజనేయులు, భావరాజు శ్రీనివాసరావు, పసుమర్తి కనకలత, యస్. వసుంధర, వేదుల పార్వతి, ఒడ్లమాని బాలసుందరి, వి. శ్రీలక్ష్మి, బి. ప్రత్యూష, నరిశిపురం రాఘవేంద్రరావు (హైదరాబాద్), ఎ. గోపీనాదరావు, పి.బి.యస్. ఇందిర, డా. సామంచి ప్రభాకరరావు (విజయనగరం), తెనాలి శేషగిరిరావు (పీలేరు), పరుచూరి రవిబాబు (రేపల్లె), టి. రాజేశ్వరి, ఆదుర్తి విజయమూర్తి, ఉమ సలాది, కె. నాగలక్ష్మి, నారాయణ చైతన్య, కె.వి. సుభద్ర (విశాఖపట్నం), న్యాయపతి వెంకటమణి, వి.యస్. మంగళంపల్లి (భువనేశ్వర్), జె. సావిత్రి (అనంతపురం), కవిరామని శ్రీనిధి, మున్నంగి కుసుమ, టి. లక్ష్మీకృష్ణ (న్యూఢిల్లీ), ఎం. సీతామహాలక్ష్మి, బి. మదాలస (బెంగుళూరు), గరికపాటి మేష్టారు (కాకినాడ), కె. దామోదరాచార్య (అమరావతి), పి.హేమనళిని (హనుమకొండ), ఎన్. కళ్యాణి (ఔరంగాబాద్), దేవరం సతీష్‌కుమార్ (మెట్టుపల్లి), వి. దేముడు (కలిగొట్ల), పరుచూరి రవిబాబు (రేపల్లె), ఇందుకూరి లక్ష్మి (కొత్తవలస), కె.బి. ప్రసాద్ (టి.బి. డామ్), ఓరుగంటి మురళీధర్, వై. బాలసుందరం (కర్నూలు), పి.వి. రామారావు (ఖమ్మం), గరిమెళ్ళ అన్నాజీరావు (ఎ.అన్నవరం), అల్లీ రామకృష్ణ (కలికిరి), కె.వి. దుర్గామోహనరావు (నల్గొండ), కె. వసంతకుమార్ (దేవరకొండ), యు.యు.యు. (ఎమ్మిగనూరు), కె. సుబ్రహ్మణ్యం నాయుడు (నంద్యాల), వి. దేవేందర్ (ఘన్‌పూర్), మంగళాపురపు శ్రీకృష్ణమూర్తి (పేరాల), డా. సి.వి.కె.వై. శర్మ, రామరాజు లక్ష్మీనారాయణ (గుంటూరు), కణుగుల వెంకటరావు (శ్రీకాకుళం), ఎం.వి.దాస్ (ఎస్.కోట), పి. వరదరాజు (అనంతపురం), డా. మండుశ్రీ (ఒంగోలు), సి.హెచ్.శ్రీనివాసమూర్తి (వరంగల్), కోగంటి మురళీకృష్ణ (చిలకలూరిపేట), వి.వి. సూర్యనారాయణమూర్తి (కాకినాడ)

## పజిలింగ్ పజిల్ - 132 ఫలితాలు

***విజేతలు:*** పిసుపాటి దాక్షాయణి (సికిందరాబాద్); డి. వర్ణ (కరీంనగర్)

***విజేతలు కాని విజేతలు :*** నరిశిపురం సిద్ధార్థ మోహన్ (హాంకాంగ్), ఎం. లలితకుమారి (గుంటూరు), ఎం. శ్రీరామమూర్తి, రేగులగెడ్డ సుందరలక్ష్మి, పి. స్వరూప సుందరి, జ్యోతి కాకాని, రావులపల్లి కేశవరావు, వి. శ్రీలక్ష్మి, ఎస్.ఎస్. ప్రసాద్, వారణాసి మహాదేవు, డా. యస్. రాధాకృష్ణ, బి. కృష్ణమూర్తి, భావరాజు శ్రీనివాసరావు, వి.వి. రమణ, డా. బి.ఆర్. రెడ్డి, కె. అనసూయాదేవి (హైదరాబాద్), డాక్టర్ ఎస్. ప్రభాకరరావు, పి.బి.ఎస్. ఇందిర, ఎ. గోపీనాధరావు (విజయనగరం), ఎం.ఎం. మురళి, డి. విజయభాస్కర్, శివలెంక కుమార శాలంకాయన, ఎం. రధీతరశర్మ, కోట లలిత, (సికిందరాబాద్), వి.దేవసేనమ్మ (గూడూరు), కె.బి. రామలింగం, వై. రామలక్ష్మి (చెన్నై), జి. ముత్తుమారన్, ఆర్. ఇంద్రావతి మాడుగుల వెంకట సుబ్బలక్ష్మి (విజయవాడ), పి.వరదరాజు (అనంతపురం), బి. సత్యసాయి శ్రీనివాస్ (సిల్ కేంపస్), రామరాజు లక్ష్మీనారాయణ, డా. సి.వి.కె.వై. శర్మ, వివేకానంద తలకోల (గుంటూరు), బి. మదాలస, ఎం. సీతామహాలక్ష్మి (బెంగుళూరు), వి. దేవేందర్ (ఘన్‌పూర్), మంగళాపురపు శ్రీకృష్ణమూర్తి (పేరాల), నారాయణచైతన్య, విజయలక్ష్మి గోడా, పి. మధుమతి, ఎం.బాల, ఆదుర్తి విజయమూర్తి, రాగతి రత్నకుమారి, పి.వి. రాజేశ్వరి (విశాఖపట్నం), కె. సుబ్రహ్మణ్యం నాయుడు (నంద్యాల), యు.యు.యు. (ఎమ్మిగనూరు), వై. బాలసుందరం, ఓరుగంటి మురళీధర్ (కర్నూలు), కె. వసంతకుమార్ (దేవరకొండ), అల్లీ రామకృష్ణ (కలికిరి), ఎం. లక్ష్మీదేవి (ముంబయ్), గరిమెళ్ళ అన్నాజీరావు (ఎ. అన్నవరం), కె.వి. ప్రసాద్ (టి.వి.డ్యామ్), పి. వి. రామారావు (ఖమ్మం), వేలూరి భారతి, వి. సరస్వతి, వి. శ్యామలాశ్రీ, గరికిపాటి మేష్టారు, పొన్నాడ సుభద్రాదేవి (కాకినాడ), కూచి ప్రభావతి, గొడవర్తి ప్రేమలత (ముంగండ), ఇందుకూరి లక్ష్మి (అప్పనదొరపాలెం), డి. జగదీశ్వరి (అమలాపురం),, కె. దామోదరాచార్య (అమరావతి), తెన్నేటి అహల్యాదేవి (హనుమకొండ), ఎన్. కళ్యాణి (ఔరంగాబాద్), జె. సావిత్రి (అనంతపురం), ఆచంట ఉమాదేవి (న్యూఢిల్లీ), కె.వి. సుబ్రహ్మణ్యం (నెల్లూరు), డాక్టర్ ఉప్పల వెంకట రమణయ్య (కడప), ఎన్.వి. మణి (భువనేశ్వర్), ఎం.పి. పద్మావతి (తిరుపతి) తెనాలి శేషగిరిరావు (పీలేరు), ఆర్.వి. చలం(ఎర్రగొండపాలెం), వేదుల సూర్యనారాయణమూర్తి (తణుకు), తాజరావు (కోల్‌కటా), ఆర్. రమాప్రసాదరావు (మాంగళూరు)

***గమనిక : విజేతలు ఇద్దరికి చెరి 100 రూపాయలు విలువ గల పుస్తకాలు పంపబడ్డాయి.***




# తెలుగు కథకు దీటులేని గీటురాయి కోడూరి శ్రీరామమూర్తి

**-ఎలక్ట్రాన్**

1961లో టాగూరు శతజయంత్యుత్సవ సంవత్సరసందర్భంగా పలు రాష్ట్రాలతో సహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందంజ వేసి, పాఠశాలా విద్యార్థులకు సులభగ్రాహ్యమైన రీతిలో 'టాగూర్ జీవిత చరిత్ర' రచనా పోటీని నిర్వహించింది. ఆ పోటీలో 2300 రూపాయల ప్రథమ బహుమతిని గెలుచుకొన్నది రాజమహేంద్రపుర వాసులైన ఓ మాతాపుత్రులు. ఆమె సుప్రసిద్ధ రచయిత్రి కీ.శే. శ్రీమతి కోడూరి లీలావతీదేవి. ఆ తనయుడు అప్పటికి యిరువది సంవత్సరాల వయసులోనున్న విద్యార్థి శ్రీరామమూర్తి. యిప్పటికీ నిర్విరామంగా తన సాహిత్య విమర్శనా లేఖనిని కొనసాగిస్తూ, తెలుగు నవలా, కథా సాహిత్య విమర్శనా వేదికపై ఓ సుస్థిరమైన పీఠాన్ని అధిష్ఠించిన శ్రీ కోడూరి శ్రీరామ మూర్తి.

అయితే శ్రీరామమూర్తిగారి సమగ్ర పరిచయం చేసే ముందు ఆయన తల్లిగారైన లీలావతి (1919 - 1991)గారి గురించి క్లుప్తంగానైనా కొన్ని వివరాలు చెప్పడం సమంజసం. పుట్టినిటింకీ, మెట్టినింటికీ - ఆ రెండింటికీ నిలయమైన రాజమహేంద్రవరానికీ తన వ్యక్తిగత ప్రతిభతో వన్నె తీసుకు వచ్చిన ఘనత ఆమెకే చెల్లింది. రాజమహేంద్రవరం గర్వించి చెప్పుకోగల వ్యక్తులలో ఆమెకో ప్రత్యేక స్థానమున్నది. బాల సాహిత్యరచనలోనూ, స్త్రీలకు సంబంధించిన రచనలు చెయ్యడంలోనూ విశేషమైన కృషి చేశారామె. బాలసాహిత్య రచనలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ వారి బహుమతులు మూడుసార్లు పొందడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంవారి బహుమతి కూడా అందుకొన్నారు. "గృహనిర్వహణ శాస్త్రము"తెలుగులో రచించినందుకు అప్పటి సంయుక్త మద్రాసు రాష్ట్ర బహుమతి, అదే పుస్తకాన్ని "గృహవిజ్ఞానము" పేరిట వయోజనులకుపయుక్తమైన పుస్తకంగా మలిచి రాసినందుకు కేంద్ర ప్రభుత్వ బహుమతి ఆమె అందుకొన్నారు. వీణావాయిద్య కారిణిగా ఆకాశవాణిలోనూ, యితరత్రా అనేకమైన కచేరీలు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యత్వం మొదలుకొని అనేకమైన గౌరవ పదవులు నిర్వహించారు.

శ్రీరామమూర్తిగారి సాహిత్య వ్యాసంగాన్ని ఒక్క క్షణం పక్కకు నెట్టి ఆయన జీవిత వివరాల్లోకి పోతే - ఆయన సెప్టెంబరు 29, 1941లో జన్మించారు. తల్లిదండ్రులు శ్రీమతి లీలావతీదేవి, శ్రీపుల్లేశ్వరరావుగార్లు. లీలావతీదేవిగారి పుట్టిన రోజు కూడా సెప్టెంబరు 29 కావడం యాదృచ్ఛికం. హైస్కూలు విద్యాభ్యాసం రాజమహేంద్రవరం వీరేశలింగం హైస్కూల్లోనూ, కాలేజీ విద్యాభ్యాసం రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాలలోనూ ముగిసిన తదనంతరం, ఆంధ్ర విశ్వ విద్యాలయం వాల్తేరులోని విద్యాభ్యాసం కొనసాగించి ఎం.ఏ. (ఎకనమిక్స్) పట్టా పొందారు. 1965 నుండి 1999 సెప్టెంబరులో పదవీ విరమణ చేసే వరకూ దాదాపు మూడున్నర దశాబ్దాలు - బొబ్బిలి రాజా రంగారావు కళాశాలలో అర్థశాస్త్రంలో బోధించారు. ఆయన యిద్దరి కుమారులలోనూ ఒకరు అమెరికాలోనూ, మరొకరు హైదరాబాద్‌లోనూ పనిచేస్తున్నారు. యిద్దరూ వివాహితులు. పదవీ విరమణ చేసిన తర్వాత శ్రీమతి భారతితో స్వస్థలమైన రాజమహేంద్రవరంలో పునః స్థిర నివాసమేర్పరచుకొని సాహిత్య విమర్శనా వ్యాసంగాన్ని కొనసాగిస్తున్నారు.

***కథారచయితగా శ్రీరామమూర్తి:***

పలువురి ప్రశంసలందుకొన్న "గృహవిజ్ఞానం" పుస్తకం రాసినందుకు బహుమతి ప్రదానం చేస్తూ, అప్పటి డిప్యూటీ స్పీకరు శ్రీ పసల సూర్యచంద్రరావుగారు లీలావతి దేవిగారిని అభినందిస్తూ 'మీ కుమారుడు కూడా మీ వలే సాహిత్య రంగంలో భాసిస్తాడని ఆశిస్తున్నాన'ని అన్నారు. స్టేజికి ఓ పక్కగా నిల్చుని తల్లిగారి సత్కార కార్యక్రమాల్ని వీక్షిస్తున్న శ్రీరామమూర్తి పసల సూర్యచంద్రరావు గారిని సమీపించి, తన జేబులో మడిచి ఉన్న ఓ కాయితాన్ని ఆయన కందించారు. అది 'నేనూ - నా చెల్లీ' అని శ్రీరామమూర్తి గారు రాసిన మొదటి కథ. సూర్యచంద్రరావుగారి కోరిక మేరకు శ్రీరామమూర్తి దానిని చదివి వినిపించారు. యింట్లో చెల్లి అవతరించిన తర్వాత తల్లిదండ్రుల శ్రద్ధ అటు వైపు మళ్ళడంతో ఓ పన్నెండేళ్ళ బాలుని మనసులో చెలరేగిన భావాల సమీకరణమా కథ. ఈ విధంగా 1953 సెప్టెంబరులో ఓ పన్నెండేళ్ళ విద్యార్థి సాహిత్యలేఖనిని కూడా చేబట్టి నిర్విరామంగా, నిర్విఘ్నంగా సాహితీవ్యాసంగాన్ని కొనసాగిస్తూ 2003లో స్వర్ణోత్సవ సంవత్సరాన్ని కూడా అధిగమించారు. ఈ ఉదంతాన్ని ఆయన చాలా మోహమాట పడ్తూ చెప్పారు. అయితే తప్పనిసరిగా 'రచన' తరఫున కొన్ని ప్రశ్నల్ని సంధించవలసి వచ్చింది.

*ప్రశ్న : "మీకు కథావ్యాసంగం మీద ఎప్పుడు దృష్టి పడింది. ఈ విషయమై మీ తల్లిగారి ప్రభావమెంత?"*

జవాబు: "50 ఏళ్ళ క్రితం 1953లో నా మొదటి కథ 1953లో రాజమండ్రి నుంచి వచ్చే స్థానిక వారపత్రిక "ప్రభాత్"లో ప్రచురింప బడింది. ఆ కథ పేరు 'నేనూ - నా చెల్లీ'. ఆ తర్వాత అదే పత్రికలో 53-54 సంవత్సరాల మధ్య వారానికొక కథ చొప్పున చాలా కథలు వచ్చాయి. ఆ కథలవీ యిప్పుడు నా దగ్గర లేవు. ఎంత ప్రయత్నించినా ఆ తొలినాటి నా కథలను మళ్ళీ చదవగల అవకాశం దొరకడం లేదు. 1956 ప్రాంతాల్లో ఆ పత్రిక మూతపడిందను కొంటాను. ఆ పత్రికకు సంబంధించిన వారెవరూ ప్రస్తుతం రాజమండ్రిలో లేరు. ఈ కథలు రాసేనాటికి నా వయసు 12-13 సంవత్సరాలు మాత్రమే. కథలు రాయడం విషయంలో ఇన్స్పిరేషన్ ఉండేదేమోగాని ప్రత్యక్షంగా మా తల్లిగారి ప్రభావం అంతగా లేదు. చదువు మీద శ్రద్ధ తగ్గుతుందని భయంతో ఆమె ఈ విషయంలో నన్నంతగా ప్రోత్సహించేవారు కాదు. అయితే నా కథలు అచ్చు అవుతూండడం ఆమెకు చాలా ఆనందాన్ని మాత్రం యిచ్చేది. ఆనాటి నా కథల్లో చాలాభాగం లెక్కల పుస్తకం మధ్యలో కాగితాలు పెట్టుకొని రహస్యంగా రాసినవే!"

శ్రీరామమూర్తిగారు ఉద్యోగంలో చేరిన తర్వాత తమ రచనా వ్యాసంగాన్ని ప్రవృత్తిగా కొనసాగించిన కాలంలో చాలా కథలే రాశారు. *'తెరతీయగరాదా' (జయశ్రీ పత్రిక)*, *'నీ కోసం ఈ కన్నీళ్ళు' (యువ)*, *'నన్ను క్షమించవూ' (యువ)*, *'మనిషి' (ఆంధ్రజ్యోతి)*, *'సప్తపది'*, *'వైదేహి భర్త' (ఆంధ్రపత్రిక)*, *'మిథ్య'*, *'నాలుగోవాడు'* ఆయన రాసిన కథలలో కొన్ని. ఈయన రూపొందించిన పాత్రలలో ఆర్ద్రత మూర్తీభవించినట్టుగా అనిపిస్తుంది. కథనంలోనూ, సంభాషణల్లోనూ, నేపథ్యంలోనూ ఓ రకమైన పేథాస్ అంతర్లీనమై పోతుంది. ఈ కారణం మూలానే మెలోడ్రామా అప్పుడప్పుడూ చోటు చేసుకొంటుంది. ఆయన కథలకు పెట్టిన పేర్లు కూడా ఈ విషయాన్ని ఋజువు చేస్తాయి. ఆయన రాసిన అన్ని కథల్నీ గురించి ప్రస్తావించడం స్థలాభావం చేత సాధ్యంకాని పని. అయితే పాత్ర చిత్రీకరణలో ఆయన పోకడెలా ఉంటాయో తెలుసుకోడానికి క్లుప్తంగానైనా కొంత చెప్పక తప్పదు.

క్షణికావేశంలో ఓ అక్రమ సంబంధంతో గర్భవతి అయిన నాయిక ఇందిర ఓ డాక్టరు సహాయంతో భ్రూణహత్య చేయించు కొంటుంది. వైవాహిక జీవితంలో మరొక వ్యక్తితో అడుగు పెట్టిన తర్వాత గర్భం దాల్చినప్పుడు, ఆమె ఆలోచనలలో తాను భూమి మీద పడకుండా చేసిన శిశువు ప్రవేశించి ఆమెను అనుక్షణమూ మనోవ్యధకు గురి చేస్తుంది. 'మాతృత్వం కన్నా మాతృత్వం తెచ్చే గౌరవం ముఖ్యం నీకు!' అనే ఆత్మక్షోభని చాలా శక్తివంతంగా చెప్పగలిగారు శ్రీరామమూర్తి *'నీ కోసం ఈ కన్నీళ్ళు'* అన్న కథలో. ఇందిర ధైర్యం కూడదీసుకొని భర్త లైబ్రరీ నుంచి తీసుకువచ్చిన



**కోడూరి శ్రీరామమూర్తి**

ఓ పుస్తకం మధ్యపేజీలలో తన గత చరిత్రను రాసి ఓ ఉత్తరం ఉంచుతుంది. భర్త ఆ ఉత్తరాన్ని చదివి భద్రంగా దాస్తాడు. ఇందిరకి ఆడపిల్ల పుడ్తుంది. భర్త కృష్ణమూర్తి ఉత్తరం సంగతి ఎత్తకపోవడంతో అతను తన్ను క్షమించాడని ఇందిర సంతోష పడ్తుంది. స్నేహితులు కృష్ణమూర్తిని ఆ పుస్తకం విషయమై ప్రశ్నించి నపుడు, రెండు పేజీలు చదివి ఆసక్తికరంగా లేకపోవడంతో ఆ పుస్తకాన్ని లైబ్రరీకి తిరిగి యిచ్చేశానని చెబ్తాడు. ఇందిర స్థితి మళ్ళీ మొదటికొచ్చి మొగుడికి తెలియవలసిన రహస్యం మొగసాల అందరికీ తెలుస్తుందని ఆందోళనకు గురవుతుంది. యిది ఒక్క యిందిర కథే కాదు. వివాహంకాని కారణంగా హత్య గావించబడ్డ ఓ గర్భస్థ శిశువు యిటువంటి ప్రతి తల్లినీ ప్రశ్నించే కథ.

మూడు మజిలీలు (ప్రజామత), మావాడి ప్రేమకథ, ఉన్నది ప్రశ్న మాత్రమే, బ్రతుకు పందెంలో కుంటి గుర్రం (ఆంధ్రభూమి), కాబోయే భార్య - ఈయన రాసిన కొన్ని ఇతర కథలు.

***నవలా రచయితగా శ్రీరామమూర్తి:***

*'నీటిలో నీడలు'* (1966) వీరి మొదటి నవల. పరిస్థితుల ప్రభావంతో ట్రాజిక్ ఎలిమెంట్స్ జీవితాల్లో ఎలా ప్రవేశిస్తాయో చెప్పే సాంఘిక నవల. *'కల లాంటి జీవితం'* మరొక సాంఘిక నవల. సూక్ష్మంగా ఆయన కథల కోసం ఎన్నుకొన్న యితివృత్తాలకీ, అంశాలకీ విస్తృత రూపాలీ నవలలు. *'రాగమాలిక'* (కృష్ణాపత్రిక గోల్డెన్ జూబిలీ అవార్డు పొందిన నవల), *'విజయవీణ'*, *'మబ్బు తెరలు'*, *'ధృవతార'* వీరు రాసిన చారిత్రాత్మక నవలలు.

*ప్రశ్న : "కథా రచయితగా మీరు చాలానే కథలు రాశారు.*

***(మిగతా భాగం పత్రికలో చదవండి)***

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | సెలవయింది | గంధం యాజ్ఞవల్క్యశర్మ | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 2. | అమెరికా బేతాళుడి కథలు | సత్యం మందపాటి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 3. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 4. | తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి! | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 5. | చెట్టు క్రింద చినుకులు | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 6. | గవర్నమెంటాలిటీ కథలు | సత్యం మందపాటి | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 7. | మేడ్ ఇన్ అమెరికా | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 8. | కథామహల్ - 2000 | 25 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 9. | గునుపూడి కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 11. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 12. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 13. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 14. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 15. | నాటక దర్పణం | డా॥ డి.యస్.యన్. మూర్తి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 16. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 19. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 20. | ఎన్నారై కథలు | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 21. | చీకటిలో చందమామ *(నవల)* | సత్యం మందపాటి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 22. | జనారణ్యం *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 23. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 24. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 25. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 26. | శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 27. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 28. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 29. | ఆత్మధృతి | ఆదూరి వెంకట సీతారామమూర్తి | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 30. | వెలుగు వాకిట్లోకి.... | శ్రీరాజ్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 31. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 32. | మధుమేహంపై విజయపథం | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 33. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 34. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్, తెలుగు: డా. తుర్లపాటి రాజేశ్వరి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 35. | ఇరాక్ డైరీ | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |


A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

# వలయం...!




వీధులన్నీ తిరిగి తిరిగీ
ఆడి పాడీ, అలసి సొలసీ
అమ్మ ఒడిలో సేదదీరిన జ్ఞాపకం...!
సాయంకాలపు ఆకాశంలో
అద్భుత దృశ్యాల్ని చిత్రిస్తూ
గూటికి తిరిగొస్తున్న పక్షి గణం....!
కొండలు చుట్టీ, కోనలు దాటీ
సుదీర్ఘ పయనం చివర
సాగరుని కలిసిన నదీ సాదృశ్యం...!
గణితంలో ప్రతిసారీ
ఎంత పెద్దగా తానెదిగినా
కేంద్రాన్ని ఒదిలిపోని జ్యామితీ వృత్తం....!
వీటన్నిటికీ మరో అర్థం... అన్వయం....
ఇప్పటికి తెలిసింది.....
ఎక్కడేం చేసినా,
ఎప్పుడేం రాసినా.....
ఈ పద చిత్రాల పరిమళాలు
నీ చుట్టూ వలయాలై పరిభ్రమిస్తున్నప్పుడు...!!

కిరణ్ ప్రభ

Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Publisher's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Editor's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. | : | Y.V.S.R.S. Sai 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given ablve are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2004 Signature of the Publisher.


## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**12 సంచికలకు :: రు. 216 మాత్రమే!**
**(రు. 24 ఆదా!)**
**24 సంచికలకు :: రు. 408 మాత్రమే!**
**(రు. 72 ఆదా!)**
**36 సంచికలకు :: రు. 612 మాత్రమే!**
**(రు. 108 ఆదా!)**
**48 సంచికలకు :: రు. 816 మాత్రమే!**
**(రు. 144 ఆదా!)**
**60 సంచికలకు :: రు. 1020 మాత్రమే!**
**(రు. 180 ఆదా!)**
**100 సంచికలకు :: రు. 1500 మాత్రమే!**
**(రు. 500 ఆదా!)**
**జీవిత చందా : రు. 6000 మాత్రమే!**

### విదేశీ చందా వివరాలు:

ఎయిర్ మెయిల్ ద్వారా
**12 సంచికలకు**
**US $ 54 (or) equivalent Ind. Rupees (US $ 18 ఆదా!)**
**60 సంచికలకు**
**US $ 250 (or) equivalent Ind. Rupees (US $ 110 ఆదా!)**
***జీవిత చందా :* US $ 400 (or) equivalent Ind. Rupees**

గమనిక :విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :........................................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ........................................................................
..............................................................................................................
.........................................................................................................
ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount Rs..................................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs. **40/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**55/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

135 & 136

1-9-286/3,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID : ..................................................................